
ఉష్ణోగ్రత శనివారం గరిష్ఠం: 31.0 కనిష్ఠం: 22.0

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY 5 శ్రీ సత్యసాయి జిల్లా వార్తలు

ఆదివారం 5 అక్టోబరు 2025





ఇది చంద్రన్న భరోసా

ఆటో డ్రైవర్ల సేవలో..

ఎమ్మెల్యేలు, నాయకులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లకు కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, నాయకులు మెగా చెక్కులను అందించారు. ఆ సభలో వారి ప్రసంగాల వివరాలు... 7వ పేజీలో

జీఎస్టీ తగ్గింపుతో ఊరట



● జిల్లా పరిశ్రమలశాఖ జీఎం నాగరాజు

ధర్మవరం రూరల్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి వర్గాలతో పాటు వ్యవసాయ, విద్యా, వ్యాపారరంగానికి, తోలుబొమ్మల వ్యాపారానికి ఎంతో ఊరట కలిగించిందని జిల్లా పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ మేరువ చందు పేర్కొన్నారు. మండలంలోని నిమ్మలకుంట గ్రామంలో తోలుబొమ్మల కళాకారులతో సూపర్‌జీఎస్టీ సూపర్‌సేవింగ్స్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోలుబొమ్మల కళాకారులకు ఎంత మేర లబ్ధి చేకూరుతుందో వివరించారు. కార్యక్రమంలో జీఎస్టీ అధికారి రమేష్‌రెడ్డి, జీఎస్టీ ఇన్‌స్పెక్టర్ వినయ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ సాంస్కృతిక విభాగపు రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి కుళ్లాయప్ప, అంజినప్ప, దళవాయి తిరుపాలు, జ్యోతిమురళీమోహన్, బాబురావు, గ్రామ కళాకారులు పాల్గొన్నారు.



కదిరిలో ర్యాలీ చేస్తున్న దృశ్యం

ఊరూరా సంబరం



పుట్టపర్తిలో ఆటో ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

(న్యూస్ నెట్‌వర్క్, ఆంధ్రజ్యోతి)

ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చారు. 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం కింద ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 వేలు జమ చేశారు. దీంతో లబ్ధిదారులు, వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. జిల్లా వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. పుట్టపర్తిలో ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సాయి ఆరామం ఫంక్షన్ హాలులో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. 1122 మంది ఆటో డ్రైవర్లకు రూ.1.68 కోట్ల మెగా చెక్కును అందజేశారు. ఆర్డీఓ సువర్ణ, జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డు చైర్మన్ పూల శివ, నాయకులు గంగాధర్ నాయుడు, రామాంజినేయులు, ఒలిపి శ్రీనివాసులు, సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మరో హామీని నెరవేర్చిన సీఎం చంద్రబాబు

జిల్లా వ్యాప్తంగా ఆటో ర్యాలీలు.. భారీ సభలు

మెగా చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యేలు

చంద్రన్నకు ఆటోవాలా జేజేలు.. ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 వేలు జమ

ధర్మవరంలో..



● ధర్మవరంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మార్కెట్‌యార్డ్‌లో సమావేశం నిర్వహించి, మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్, నియోజకవర్గ ఇన్‌చార్జి హరీశ్‌బాబు ఆర్డీఓ మహేశ్, ఆర్టీఓ రాణి, కూటమి నాయకులు పాల్గొన్నారు. పెనుకొండలో కృష్ణదేవరాయల వై జంక్షన్ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, ఆర్డీఓ ఆనంద్‌కుమార్, డీఎస్పీ నర్సింగప్ప, కమిషనర్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు. నియోజకవర్గంలో 761 మంది ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15 వేలు అందించామని తెలిపారు.

హిందూపురంలో..





● మడకశిరలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ. నగర పంచాయతీ చైర్మన్ నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు. హిందూపురంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, మునిసిపల్ చైర్మన్ రమేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. 908 మంది ఆటో డ్రైవర్లకు రూ.1.36 కోట్ల మెగా చెక్కును అందజేశారు.

● కదిరిలో హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సీఎం చంద్రబాబు చిత్రపటానికి ఆటో డ్రైవర్లు క్షీరాభిషేకం చేశారు. అంబేడ్కర్ సర్కిల్‌లో సభ ఏర్పాటు చేశారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ బాను, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి భైరవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కదిరిలో...



పెనుకొండలో..

చుట్టుముట్టిన తెగుళ్లు

వేరుశనగకు చీడపీడల ఉధృతి

మచ్చతెగులు, ఆకుముడత, పచ్చపురుగు దాడి

ఎదుగుదల లేని పైరు.. ఆందోళనలో రైతులు



వసంతపురం వద్ద తెగులు సోకిన వేరుశనగ

ధర్మవరం రూరల్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): వాతావరణ మార్పులతో ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన వేరుశనగ పంటకు తెగుళ్ల ఉధృతి పెరిగింది. ఒకేసారి పలు రకాల తెగుళ్లు వేరుశనగ పంటను ఆశించడంతో పైరులో ఎదుగుదల లోపించిందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండలవ్యాప్తంగా 5వేల ఎకరాల్లో ఈ ఖరీఫ్‌లో వేరుశనగ సాగు చేసినట్లు అధికారులు తెలిపారు. పంట సాగుచేసి రెండునెలలు కావొస్తోంది. ప్రస్తుతం పంటకు మచ్చతెగులు, ఆకుపచ్చపురుగు, ఆకుముడత, లద్దెపురుగు ఆశించాయి. ఆకులపై మచ్చలు ఏర్పడటంతో పైరు ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. రసాయనిక మందులు పిచికారీ చేస్తున్న వాతావరణ మార్పులతో అవి పని చేయడం లేదు. ఎన్ని మందులు పిచికారీ చేసినా ఆశించిన మేర ప్రభవం చూపడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏమి చేయాలో దిక్కుతెలియని స్థితిలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేరుశనగ సాగుకు ఎకరాకు 20వేల వరకు పెట్టుబడి పెట్టామని, తెగుళ్ల బెడదతో ఏమాత్రం పంట చేతికొస్తుందో అంతు చిక్కడం లేదని రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. వ్యవసాయ అధికారులు కనీసం పంటల వైపు చూడటం లేదని, ఫర్టిలైజర్ షాపు వారు ఇచ్చిన మందులే వాడుతున్నామని రైతులు చెబుతున్నారు. ఈ తెగుళ్ల ఉధృతితో వేరుశనగ దిగుబడి సరిగా రాదేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రెండుసార్లు పిచికారీ చేశా



నేను రెండున్నర ఎకరాల్లో వేరుశనగ సాగుచేశా. పంట సాగుచేసి రెండునెలలు కావస్తోంది. అయితే ఒకేసారి పంటపై ఆకుముడత, మచ్చతెగుళ్లతో పంట ఎదగుదల ఆగిపోయింది. దీంతో ఇప్పటికే సుమారు రూ.6వేలు వెచ్చించి రెండుసార్లు మందులు పిచికారీ చేశా. ఈతెగుళ్ల వల్ల పంట దిగుబడి తగ్గుతుందని ఆందోళనగా ఉంది.

- కొండప్ప, రైతు, వసంతపురం, ధర్మవరం మండలం

సకాలంలో మందులు పిచికారీ చేయాలి



వేరుశనగలో తెగుళ్లను సకాలంలో గుర్తించి మందులను పిచికారీ చేసుకోవాలి. మచ్చతెగుళ్ల నివారణకు మ్యాంకోజెబ్ అనే రసాయన మందును లీటర్ నీటికి 2.5ఎంఎల్, రసం పీల్చేపురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ మందును 30.5శాతం ఎస్‌సీ లీటర్ నీటికి 0.2 నుంచి 0.25ఎంఎల్, పచ్చపురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5శాతం ఎస్‌జీ లీటర్ నీటికి 0.5గ్రాముల ప్రకారం మందులను పిచికారీ చేస్తే ప్రయోజనం ఉంటుంది. ఇంకా తెగుళ్ల నివారణ కోసం వ్యవసాయాధికారులను సంప్రదించి వారి సలహామేరకు రసాయన మందులను పిచికారీ చేయాలి.

- ముస్తఫా, ఏఓ, ధర్మవరం

భార్యను వేధించాడని కక్ష

2023లో స్నేహితులతో కలిసి హత్య

రెండేళ్లకు లొంగిపోయిన నిందితులు





రెండేళ్ల కిందట హత్యకు గురైన అమర్‌నాథ్, నిందితులను చూపుతున్న డీఎస్పీ శివనారాయణ స్వామి

కదిరి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): స్నేహితుడి భార్యపై కన్నేసిన ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ కేసు మిస్టరీ రెండేళ్ల తరువాత వీడింది. కదిరి డీఎస్పీ శివనారాయణ స్వామి ఆ వివరాలను శనివారం విలేకరులకు తెలిపారు. నల్లచెరువు మండలం అల్లుగుండు గ్రామానికి చెందిన షేక్ దాదాపీర్, తంగేడుకుంట అమర్‌నాథ్ స్నేహితులు. ఒక రోజు దాదాపీర్ కోసం అమర్‌నాథ్ ఆయన ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో దాదాపీర్ ఇంట్లో లేడు. ఆయన భార్య స్నానం చేస్తుండగా అమర్‌నాథ్ వీడియో తీశాడు. ఆమెకు చూపించి, తన కోరిక తీర్చాలని కోరాడు. లేదంటే వీడియోను అందరికీ చూపిస్తానని బెదిరించాడు. ఈ విషయాన్ని ఆమె తన భర్తకు తెలిపారు. దీంతో ఆగ్రహించిన దాదాపీర్.. అమర్‌నాథ్‌ను చంపేయాలని నిర్ణయించుకున్నాడు. తన స్నేహితులు.. కదిరికి చెందిన పఠాన్ మహమ్మద్, నల్లచెరువు మండలం కుమ్మరవాండ్లపల్లికి చెందిన సాదిక్ బాషా సాయం కోరారు. 2023, జూన్ 10వ తేదీ రాత్రి 11 గంటలకు అమరనాథ్‌ను ఆ ఇద్దరి సాయంతో కదిరి మండలం బాలప్పగారిపల్లి సమీపంలోని గుట్ట వద్దకు ఆటోలో తీసుకెళ్లాడు. అక్కడ రాళ్లతో కొట్టి చంపేశారు. మృతదేహానికి రాళ్లు కట్టి.. నల్లచెరువు మండలంలోని చెర్లోపల్లి డ్యాంలో పడేశారు. మృతదేహం బయటపడటంతో నల్లచెరువు పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేశారు. కానీ ఛేదించలేదు. ఎస్పీ సతీష్ కుమార్ పాత కేసులను బయటకు తీశారు. ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేయించారు. విషయం తెలుసుకున్న నిందితులు ఈ నెల 3న నల్లచెరువు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయారు. వారిని కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించామని డీఎస్పీ తెలిపారు. సమావేశంలో రూరల్ సీఐ నాగేంద్ర, నల్లచెరువు ఎస్ఐ మగ్బుల్ బాషా పాల్గొన్నారు.

ఆలయాలే టార్గెట్..!

● ఏపీ, కర్ణాటకలో చోరీలు

● అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

● రూ.22 లక్షల ఆభరణాలు స్వాధీనం

● వివరాలు వెల్లడించిన ఎస్పీ జగదీష్

నిందితులను మీడియా ఎదుట హాజరుపరిచిన ఎస్పీ జగదీష్



అనంతపురం క్రైం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ఆలయాల్లో చోరీ చేసే ముఠాను కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఏపీ, కర్ణాటకలోని 18 ఆలయాల్లో ఈ ముఠా చోరీలు చేసినట్లు గుర్తించారు. ముఠా నుంచి రూ.22 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, రాగి, ఇత్తడి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు వివరాలను కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబుతో కలిసి ఎస్పీ జగదీష్ వివరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. శెట్టూరు మండలం మాకొడికి గ్రామానికి చెందిన మర్రిస్వామి అలియాస్ సంగీత(45), రాజు(37), శెట్టూరుకు చెందిన ముచ్చర్లపల్లి శ్రీనివాసులు(49) స్నేహితులు. వ్యసనాలకు బానిసలయ్యారు. డబ్బు కోసం ఆలయాలు, ఊళ్లకు దూరంగా ఉండే ఇళ్లను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడేవారని తెలిపారు.

ఇక్కడంతా చోరీలు..

శెట్టూరు మండలం పర్లచేడు తాటి మారెమ్మ ఆలయం, చింతర్లపల్లి ఆంజనేయస్వామి ఆలయం, కుందుర్పి మండలం బెస్తరపల్లిలోని సవారమ్మ దేవాలయం, యర్రగుంలోని మారెమ్మ ఆలయం, కంబదూరు మండలంలోని కొత్తమిద్దెల పెద్దమ్మ ఆలయం, రాంపురం మారెమ్మ ఆలయం, కొత్తూరు నరసింహస్వామి ఆలయం, అండేపల్లిలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, వైసీపల్లి గౌడ చంద్రమ్మ ఆలయం, కొగరబండ తిమ్మప్ప దేవాలయం, కళ్యాణదుర్గం మండలం కదరంపల్లి పోలేరమ్మ ఆలయం, గోళ్లలోని మారెమ్మ ఆలయం, బోరంపల్లిలోని సుంకులమ్మ, మారెమ్మ ఆలయాలు, కళ్యాణదుర్గం అక్కమాంబ ఆలయం, బెళుగుప్ప (మిగతా 7లో...)

బిరబిరా కృష్ణమ్మ

● నెలన్నరలోపే జిల్లాకు ఆరు టీఎంసీల నీరు

● చివరి చెరువులను తొలుత నింపే ప్రణాళిక

● ఆనందంలో ఆయకట్టు రైతాంగం



హంద్రీనీవా ప్రధాన కాలువలో కృష్ణమ్మ పరవళ్లు

పుట్టపర్తి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా కాలువల్లో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. గతంలో ఎప్పుడు లేని విధంగా జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లు కృష్ణా జలాలతో కళకళలాడుతున్నాయి. హంద్రీనీవా ద్వారా ఉమ్మడి జిల్లాల్లో అన్ని చెరువులకు నీరు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో హంద్రీనీవా కాలువను ఆధునికీకరించింది. జూలై 17న నంద్యాల జిల్లా మల్యాల పంప్‌హౌస్ వద్ద సీఎం చంద్రబాబు హంద్రీనీవా కాలువకు నీటిని లాంఛనంగా విడుదల చేశారు. నెల తరువాత జీడిపల్లి రిజర్వాయర్ నుంచి రెండోవిడత కాలువకు నీటిని విడుదల చేశారు. ముందస్తుగా కాలువ లైనింగ్ పనులు చేపట్టడంతో సాఫీగా కృష్ణమ్మ ప్రవాహం సాగింది. దీంతో జిల్లాలో రిజర్వాయర్లు, చెరువులు నీటితో నిండిపోయాయి. మల్యాల పంపుహౌస్ నుంచి ఇప్పటిదాకా ఉమ్మడి కర్నూలు, అనంత జిల్లాలకు 17 టీఎంసీలు నీరు ఎత్తిపోసినట్లు అధికారులు తెలిపారు. జీడిపల్లి నుంచి విడుదల చేసిన నీటిలో శనివారానికి ఆరు టీఎంసీల నీరు శ్రీసత్యసాయి జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులకు చేరింది. ఈనేపథ్యంలో జిల్లాలో అన్ని చెరువులను ముందస్తుగానే నింపే ప్రణాళికతో హంద్రీనీవా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

మడకశిర ఉప కాలువలో నిండుగా నీటి ప్రవాహం



చివరి చెరువులకు నీరిచ్చేలా..

శ్రీసత్యసాయి జిల్లాలో 176 చెరువులను నింపేలా ప్రణాళిక చేపట్టారు. ఇందులో తొలి ప్రాధాన్యంగా చివర చెరువులను నింపేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి రెండో దశలో ప్రధాన కాలువకు వెయ్యి క్యూసెక్కుల నీటిని వదిలారు. దీంతో జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులను నింపుతూ పుంగనూరు ఉపకాలువకు నీటి ప్రవాహం సాగుతోంది. గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి జలాశయాలను నింపి తద్వారా సమీపంలోని చెరువులకు నీరు ఇస్తున్నారు. ప్రధానంగా మడకశిర ఉప కాలువ కింద 103 చెరువులు ఉండగా గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసి ఈ కాలువ కింద చిట్ట చివర ఉన్న మడకశిర నియోజకవర్గంలోని చెరువులకు తొలి ప్రాధాన్యత కింద నీరు ఇస్తున్నారు. మడకశిర ఉప కాలువ కింద మడకశిరలో పలు చెరువులను నింపి, అక్కడి నుంచి హిందూపురం, పెనుకొండ నియోజక వర్గాల్లో చెరువులకు నీరు విడుదల చేసేలా ప్రణాళిక చేపట్టారు. జిల్లాలో రాప్తాడు, ధర్మవరం, పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల్లో ఇప్పటిదాకా 24 చెరువులు నిండగా, 34 చెరువులకు నీటి ప్రవాహం కొనసాగుతోంది. 119 చెరువులకు ప్రాధాన్యత క్రమంలో నీరు ఇవ్వనున్నారు. దీనిపై జిల్లా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చిట్టచివరి చెరువుకూ నీరు

జీడిపల్లి రిజర్వాయర్ నుంచి రెండో దశలో ప్రధాన కాలువతోపాటు మడకశిర ఉపకాలువలో నీటి ప్రవాహం సాగుతోంది. ఈ నీటి ద్వారా జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులను నింపుతున్నాం. ఇప్పటి దాకా నంద్యాల జిల్లా మల్యాల నుంచి ఉమ్మడి కర్నూలు, అనంత జిల్లాలకు 17 టీఎంసీ నీరు విడుదల చేశాం. జీడిపల్లి రిజర్వాయర్ నిండిన తర్వాత అక్కడి నుంచి శ్రీ సత్యసాయి జిల్లాలోని చెరువులకు ఆరు టీఎంసీల నీరు చేరింది. అన్ని చెరువులకు నీరు ఇవ్వాలన్న ప్రాధాన్యత క్రమంతో నీరు ఇస్తున్నాం. హంద్రీనీవా కాలువ ఆధునికీకరణతో నీటి ప్రవాహం వేగంగా సాగుతోంది. మడకశిర ఉప కాలువ కింద మడకశిరలో చిట్టచివర చెరువుకు నీరు ఇచ్చి అక్కడ నుంచి మిగతా చెరువులు నింపుకుంటూ వస్తున్నాం.

- రాజా స్వరూప్ కుమార్, ఎస్‌ఈ, హెచ్‌ఎన్ఎస్ఎస్

ఇది చంద్రన్న భరోసా

చంద్రబాబు చిత్తశుద్ధి..



చెక్కును చూపుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ఆటో డ్రైవర్ల సేవలో.. పథకం సీఎం చంద్రబాబుకు బడుగుల అభ్యున్నతి పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుతోంది. టీడీపీ కూటమి ప్రభుత్వం పేదల పక్షం వహిస్తుంది. ఉచిత బస్సు పథకం కారణంగా ఆటోవాలాలు నష్టపోకూడదనే ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయాన్ని అందించడం హర్షించదగ్గ విషయం. నియోజకవర్గంలో లబ్ధిదారులకు రూ.2.59 కోట్లు అందింది.

- గుమ్మనూరు జయరాం, గుంతకల్లు ఎమ్మెల్యే

కూటమి వచ్చాకనే సంక్షేమం...

మీకు అండగా నిలవాలనే..

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు కొంద ఆదాయం తగ్గింది. వారికి ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ విషయాన్ని గుర్తించి, డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టితో ఉంచుకుని ప్రభుత్వం వారికి ఆర్థికంగా అండగా నిలబడుతోంది. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ద్వారా రాష్ట్ర పునర్నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆటో డ్రైవర్లు ఈ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలి.

- ఆనంద్, కలెక్టర్, అనంతపురం జిల్లా



చెక్కు అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, నాయకులు

ఆటో డ్రైవర్ల సేవలో.. ఎమ్మెల్యేలు, నాయకులు

సద్వినియోగం చేసుకోండి...

టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ఆటో, టాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఏటా రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. అందులో భాగంగానే 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని ప్రారంభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మీ కష్టాలను అర్థం చేసుకుని, మీకు అండగా నిలుస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. అర్హుల బ్యాంకు ఖాతాలో ఈ సొమ్ము జమ అవుతోంది. ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- బండారు శ్రావణిశ్రీ, శింగనమల ఎమ్మెల్యే

లైసెన్స్‌కు డబ్బులిస్తా..



కళ్యాణదుర్గంలో మెగా చెక్కును విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

టీడీపీ కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల ఖాతాలో రూ.15 వేలు చొప్పున జమ చేసింది. నియోజకవర్గంలో 323 మందికి లబ్ధి చేకూరింది. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోండి. ఆర్థిక ఇబ్బందులు ఉంటే ఆ డబ్బును నేనే ఇస్తాను. వైసీపీ పాలనతో ఆటో డ్రైవర్లను ఆదుకోలేదు. పైగా గుంతల రహదారులతో ఇబ్బంది పెట్టారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమస్యలన్నీ తీరాయి. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతోంది.

- అమిలినేని సురేంద్ర బాబు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే

వైసీపీ హయాంలో దోచేశారు..



ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

పేదలు సంతోషంగా ఉండాలన్నదే చంద్రన్న ఆకాంక్ష. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆటో డ్రైవర్లకు అండగా నిలిచారు. ప్రయాణికులను సురక్షితంగా గమన్యానికి చేర్చే మీకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. వైసీపీ హయాంలో రోడ్లన్నీ గుంతలు పడ్డాయి. పన్నులు పెంచి డ్రైవర్లను ఇబ్బంది పెట్టారు. రూ.10 వేలు ఇచ్చి పన్ను రూపంలో కాజేశారు. చంద్రబాబు సీఎం కాగానే ఆ సమస్యలన్నీ తీరాయి. త్వరలో స్పెషల్ డ్రైవ్ పెట్టి ఆటో డ్రైవర్లుకు లైసెన్స్, ఇన్సూరెన్స్ రిజిస్ట్రషన్ చేయిస్తాం. అప్పుడే ఆటో డ్రైవర్లు, ప్రయాణికులకు భద్రత ఉంటుంది.

- ఎంఎస్ రాజు, మడకశిర ఎమ్మెల్యే

పేదింట వెలుగులు



ఆటో డ్రైవర్లతో కలిసి చెక్‌ను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే కాలవ

ఆటో కార్మికులకు ఏడాదికి రూ.15 వేల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందజేస్తోంది. జగన్ హయాంలో 2.65 లక్షల మందికి ఏడాదికి రూ.265 కోట్లు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం మూడు లక్షల మందికి రూ.436 కోట్లు ఇచ్చింది. కష్టాన్ని నమ్ముకుని జీవిస్తున్న పేద కుటుంబాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారు. వీలైనంత ఎక్కువమందికి సాయం అందేలా నిర్ణయం తీసుకున్నారు.

- కాలవ శ్రీనివాసులు, రాయదుర్గం ఎమ్మెల్యే

లైసెన్స్ తీసుకోండి..



చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

వైసీపీ ప్రభుత్వంలో అప్పులు చేసి రాష్ట్రాన్ని కష్టాలోకి నెట్టారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ఆ కష్టాల నుంచి గట్టెక్కిస్తున్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారు. నియోజకవర్గంలో 1,752 మంది ఆటో డ్రైవర్లకు రూ.2.63 కోట్ల లబ్ధి చేకూరింది. ఆటో డ్రైవర్లు చాలా కష్టపడతారు. వారికి లైసెన్స్ లేకపోవడంతో నష్టపోతున్నారు. అందుకే లైసెన్స్ లేకుంటే ఈ పథకం వర్తించదనే నిబంధన పెట్టారు. అందరూ లైసెన్స్ తీసుకోండి. జాగ్రత్తగా ఆటోను నడపండి. మీరు బాగుండాలన్న ఉద్దేశంతో ఈ సూచనలు చేస్తున్నాను.

- పరిటాల సునీత, రాప్తాడు ఎమ్మెల్యే

సీఎం చెప్పారు.. చేశారు



నమూనా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగ సభలో దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇచ్చినమాట నిలబెట్టుకున్నారు. అనంతపురం అర్బన్‌లో 1,137 మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూరింది. ప్రతి సంవత్సరం ఈ పథకాన్ని అమలు చేస్తాం. వైసీపీ హయాంలో కొందరికి మాత్రమే.. అదీ రూ.10 వేల సాయం అందించారు. కూటమి ప్రభుత్వం అర్హులందరికీ లబ్ధి చేకూర్చింది.

- దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే

జనం కష్టాలు చూశారు..



మెగాచెక్కును అందజేస్తున్న పరిటాల శ్రీరామ్, చిలకం మధు, సందిరెడ్డి, జీఎం శేఖర్, హరీశ్‌బాబు, ఆర్డీఓ మహేశ్, ఆర్టీఓ రాణి

సీఎం చంద్రబాబు ప్రజల కష్టాలను చూశారు. అందుకే ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారు. అధికారంలోకి రాగానే వాటిని అమలు చేశారు. ఆటో డ్రైవర్లు పడుతున్న కష్టాన్ని యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ స్వయంగా చూశారు. వారికోసం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎన్నికల నామినేషన్ సమయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ర్యాలీకి భారీగా జనం వచ్చారు. ఆయన వాహనం ఇరుక్కుపోవడంతో ఆటోలో వెళ్లి నామినేషన్ వేశారు.

- పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డి, ధర్మవరం నేతలు

రజనీ స్టైల్..



చెక్కును పంపిణీ చేస్తున్న జేసీపీఆర్

తాడిపత్రిలో మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ నిర్వహించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఆటో డ్రైవర్ యూనిఫాం వేసుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. రజనీకాంత్ తరహాలో 'బాషా' సినిమా డైలాగులు చెప్పి ఆకర్షించారు. నియోజకవర్గంలో 1614 మందికి రూ.2.42 కోట్ల లబ్ధి చూకూరిందని తెలిపారు. పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లతో కలెక్టర్, ఎమ్మెల్యే, నాయకులు

ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా జిల్లాలో 5,720 మంది లబ్ధి పొందారు. ప్రభుత్వం ఇస్తున్న రూ.15 వేలను ప్రతి ఆటో డ్రైవర్ సద్వినియోగం చేసుకోవాలి. మీరు కష్టజీవులు. ఈ విషాయాన్ని గుర్తించి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. వచ్చిన సొమ్ముతో వాహనాలకు మరమ్మతు, బీమా చేయించండి. అప్పుడే మీకు, ప్రయాణికులకు భద్రత ఉంటుంది.

- శ్యాంప్రసాద్, కలెక్టర్, శ్రీసత్యసాయి జిల్లా

ఆటో కార్మికులకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరింది. నియోజకవర్గంలో 1,122 మందికి రూ.1.68 కోట్ల లబ్ధి చేకూరింది. లైసెన్సులు లేనివారికి మా డబ్బుతో లైసెన్స్ ఇప్పిస్తాం. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించండి. డ్రైవింగ్‌లో నిబంధనలు పాటించండి.

- పల్లె సింధూరా రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే

ఆలయాలే టార్గెట్..!

(5వ పేజీ తరువాయి)

మండలం యలగలవంకలోని గౌసంద్ర మారెమ్మ ఆలయం, గంగవరంలోని మారెమ్మ ఆలయం, గంగవరం-విరుపాపల్లి గ్రామాల మధ్య ఉన్న సుంకులమ్మ ఆలయాల్లో చోరీలు చేశారు. దేవుళ్ల, దేవతల విగ్రహాలకు అలంకరించిన ఆభరణాలు, రాగి, ఇత్తడి వస్తువులను చోరీ చేశారు. కళ్యాణదుర్గం పట్టణం, మండలంలోని దాసంపల్లిలోని రెండు ఇళ్లలో బంగారం ఆభరణాలను తస్కరించారు.

పక్క రాష్ట్రంలోనూ కేసులు

నిందితులపై కర్ణాటకలోని చిత్రదుర్గం జిల్లా హిరియూరు, అబ్బినహోల్, చెళ్లికేర పట్టణంలో చోరీ కేసులు ఉన్నాయి. కళ్యాణదుర్గం డీఎస్పీ రవి బాబు ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం రూరల్, అప్‌గ్రేడ్ స్టేషన్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వీరిని అరెస్టు చేశారు. మొత్తం 44 గ్రాముల బంగారం ఆభరణాలు, 12.350 కిలోల వెండి ఆభరణాలు, వస్తువులు, 20 కిలోల ఇత్తడి గంటలు, 5 కిలోల రాగి బిందెలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేయడంలో కీలకపాత్ర పోషించిన సీఐలు నీలకంఠేశ్వర, వంశీకృష్ణ, పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

ఎదురెదురుగా కార్లు ఢీ

దంపతుల మృతి.. ఐదుగురికి గాయాలు

విడపనకల్లులో రోడ్డు ప్రమాదం

విడపనకల్లు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద బళ్లారి-అనంతపురం 42వ జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. విడపనకల్లు పోలీసులు తెలిపిన మేరకు విశాఖపట్నానికి చెందిన సుధీర్(35) కియ కంపెనీలో విధులు నిర్వహిస్తు అనంతపురంలో కాపురం ఉంటున్నాడు. సుధీర్ తన భార్య లావణ్య(30), కుమారుడు ఉదయ్‌తో కలిసి కారులో శనివారం అనంతపురం నుంచి హంపికి బయల్దేరాడు. అనంతపురానికి చెందిన నలుగురు స్నేహితులు శ్రీనివాసులు, సంజీవరెడ్డి, నాగిరెడ్డి, వెంకటప్పనాయుడు గోవాకు వెళ్లి అనంతపురం తిరిగి వస్తున్నారు. విడపనకల్లు పెట్రోల్ బంక్ వద్దకు రాగానే రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో రెండు కార్ల ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. రెండు కార్లలో ఉన్న ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. విడపనకల్లు పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ లావణ్య మృతి చెందారు. మిగిలిన ఆరుగురిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. అక్కడ సుధీర్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మిగిలిన వారి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. అయితే ఏ కారు మరో కారును ఢీ కొట్టిందో స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. విడపనకల్లు ఎస్ఐ ఖాజాహుస్సేన్, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆయాల గొడవ.. ఆకలితో పసికందు మృతి

శిశుగృహలో ఆలస్యంగా వెలుగులోకి ఘటన

కట్టుకథలతో పక్కదారి పట్టించే యత్నం

అనంతపురం వైద్యం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు ఆయాల మధ్య గొడవ రెండు నెలల పసిగుడ్డు ప్రాణం తీసింది. నగరంలోని శిశుగృహలో ఆరు రోజులుగా ఆ ఇద్దరు ఆయాలు తమ డ్యూటీల గొడవలలో మునిగి పోయారేగానీ ఆ చిన్నారి ఆకలి కేకలు పట్టించుకోలేదు. దీంతో ఆ చిన్నారి అనారోగ్యానికి గురైంది. గురువారం అర్ధరాత్రి ఉలుకు పలుకు లేకపోవడంతో ఆ రోజు విధుల్లో ఉన్న ఆయా ఆ చిన్నారిని అర్ధరాత్రి 12 గంటల సమయంలో ప్రభుత్వ సర్వజనాస్పత్రికి తీసుకెళ్లింది. అయితే అప్పటికే ఆ చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం. ఈ విషయం శిశుగృహ సెంటర్ మేనేజర్, నర్సులకు తెలపడంతో గుట్టుచప్పుడు కాకుండా ఆ చిన్నారి విరేచనాలతో మృతి చెందినట్లు వైద్యుడు నిర్ధారించారని ఓ కట్టుకథతో ఐసీడీఎస్ పీడీకి ఫైలు పంపారు. అదే సమాచారాన్ని కలెక్టర్‌కు పంపారు. అయితే ఏమనుకున్నారో ఏమో గానీ ఆ శిశు గృహ మేనేజర్, నర్సు, సంబంధిత ఆయాలు చిన్నారిని ఖననం చేసే ముందు... చేయకముందు ఫొటోలు తీశారు. ఆ ఫొటోలతోనే డెత్ బిఫోర్... డెత్ ఆఫ్టర్ అంటూ అందర్నీ మాయ చేశారు. కథ సుఖాంతమైందనుకున్న తరుణంలో ఓ వర్కర్ చేసిన పనితో గుట్టు రట్టు అయ్యింది. దీంతో శనివారం అసలు కథ బయటికొచ్చింది. ఇదే విషయంపై ఐసీడీఎస్ పీడీని, శిశుగృహ మేనేజర్‌ను వివరణ అడగ్గా సేమ్ టు సేమ్ డెత్ బిఫోర్ ఫోటోలు... డెత్ ఆఫ్టర్ ఫొటోలు ఉన్నాయి. వైద్యుడు నిర్ధారించారు. చిన్నారి విరేచనాలతోనే చనిపోయిందంటూ అందరూ అదే కట్టుకథను వల్లె వేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, అధికారులు ఏ మేరకు స్పందించి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.



శిశువు మృతదేహాన్ని ఖననం చేస్తున్నట్లు చూపిన దృశ్యాలు

కులగణనతోనే బడుగులకు న్యాయం

- సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

అనంతపురం విద్య, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): కులగణనతోనే బడుగు, బలహీన వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని రాయల్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లాస్థాయి రౌండుటేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జనగణనలో కులగణన చేపట్టి బీసీకులాల ప్రాతిపదికన స్థానిక సంస్థల లో సీట్లు కేటాయించాలన్నారు. సీఎం చంద్రబాబు స్పందించి కులగణన చేపట్టి, వారి ఆర్థిక పరిస్థితుల ఆధారంగా ఆయావర్గాలకు సంక్షేమ ఫలాలు వర్తింపజేయాలని కోరారు. సమావేశంలో జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, మాజీమేయర్ రాగే పరశురామ్, కాంగ్రెస్ నాయకుడు దాదాగాంధీ, సీపీఐ నాయకులు జాఫర్. వేమయ్య యాదవ్, వివిధ ప్రజా సంఘాల నేతలు సాకేహరి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, ఇతర పార్టీల నేతలు

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

బెళుగుప్ప, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని యలగలవంక గ్రామానికి చెందిన రైతు పోతన్న(71) అప్పుల బాధతో శనివారం ఆత్మహత్య చేసుకున్నారు. రైతు భార్య పార్వతి తెలిపిన మేరకు, పోతన్న కుటుంబానికి ఏడు ఎకరాల తోట ఉంది. పంటలు పండక తీవ్రంగా నష్టపోయారు. అప్పులకు వడ్డీలు పెరిగి రూ.25 లక్షలకు చేరింది. వాటిని తీర్చే మార్గం లేక పోతన్న ఆవేదన చెందేవారు. ఈ క్రమంలో శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషపు గుళికలు మింగారు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివ తెలిపారు. రైతు దంపతులకు ఒక కుమారుడు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

ముగ్గురు విటుల సహా నలుగురి అరెస్టు

ధర్మవరం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సంజయ్‌నగర్‌లో వ్యభిచార గృహంపై దాడి చేసి ముగ్గురు విటులతో పాటు నిర్వాహకురాలిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన మేరకు పట్టణంలోని కదిరిగేటు సమీపంలోని సంజయనగర్‌లోని ఓ ఇంటిలో వ్యభిచారం జరుగుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

నేత్రదానం



పత్రాలను అందుకుంటున్న భార్య వనజ

పెనుకొండ రూరల్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): పెనుకొండ సమీపంలోని అమ్మవారిపల్లివద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నాగరాజు కళ్లను దానం చేసినట్లు ఆయన భార్య వనజ తెలిపారు. ధర్మవరం మండలం ఓబుళనాయనపల్లి గ్రామానికి చెందిన నాగరాజు కియ బస్సు డ్రవర్‌గా పని చేసేవాడు. గురువారం రాత్రి ఇంటి నుంచి ద్విచక్రవాహనంలో వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొంది. తీవ్రంగా గాయపడిన అతన్ని అనంతపురం, అక్కడి నుంచి కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. తన భర్త మృతి చెందినా మరొకరికి చూపు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో భర్త కళ్లను దానం చేసినట్లు భార్య తెలిపినట్లు కియ స్టేషన్ ఏఎస్ఐ వెంకటరమణ తెలిపారు.

న్యూస్ బాక్స్

7 నుంచి ఉరుసు ఉత్సవాలు

ధర్మవరం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఈనెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు హజరత్ సయ్యద్ మెహమూద్‌షా ఖాదర్‌వలీ రహమతుల్లా అలైగారి దర్గా వేడుకలను నిర్వహించనున్నట్టు దర్గా కమిటీ అధ్యక్షుడు కొత్వాల్ ఖాజాహుస్సేన్, సెక్రటరీ హైదర్‌వలి తెలిపారు. దర్గాలో శనివారం వేడుకల పోస్టర్లను విడుదలచేశారు. 7వ తేదీ గంధం, 8వ తేదీ ఉరుసు మహోత్సవం, 9వతేదీ జియారత్, 10వతేదీ ఫాతెహాఖానీ కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమాలకు మంత్రి సత్యకుమార్ యాదవ్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాలశ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, డీఎస్పీ హేమంత్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొంటారన్నారు.

ఆర్థిక సాయం

ధర్మవరం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న పద్మశాలీయ కులస్థులకు బహరాత్తమ పద్మాశాలీయ సంఘం నాయకులు ఆర్థికసాయం అందించారు. పట్టణంలోని నలుగురుఇకి ఆ సంఘం అధ్యక్షుడు పుత్తా రుద్రయ్య, ఉపాధ్యక్షుడు జింకా నాగభూషణ, కోశాధికారి బాలకుళ్లాయప్ప, సభ్యులు శనివారం రూ.10,116 చొప్పున మొత్తం రూ.40,464 నగదును అందజేశారు. సంఘం తరఫున పద్మశాలీయ కులస్థులకు అండగా ఉంటామని సంఘం నాయకులు పేర్కొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు అల్లుకున్న తీగల తొలగింపు

కొత్తచెరువు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వేణుగోపాలనగర్‌లో విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌కు అల్లుకున్న తీగలను శనివారం విద్యుత్‌శాఖ లైన్‌మన్ రోషన్ తొలగించారు. 'నిలువెత్తు నిర్లక్ష్యం' అనే శీర్షికతో శనివారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. స్పందించిన విద్యుత్ అధికారులు ట్రాన్స్‌పార్మర్‌కు ఉన్న తీగను తొలగించారు.

శ్రీకాళహస్తి ట్రస్టు బోర్డు సభ్యుడికి సన్మానం


లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న తెలుగుయువత నాయకులు

కొత్తచెరువు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ లక్ష్మీనారాయణను ప్రభుత్వం శ్రీకాళహస్తి ఆలయ ట్రస్టు బోర్డు సభ్యుడిగా నియమించింది, దీంతో తెలుగుయువత నాయకులు శనివారం మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ నివాసంలో ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు పత్తిపాటి వెంకటేశ్, వైవీ మురళీచౌదరి పాల్గొన్నారు.

యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు

తాడిమర్రి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలో 19సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ, యువకులకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్ మెంట్‌లో 90 రోజులు పాటు ఉచిత వసతి, భోజన సౌకర్యంతో శిక్షణ ఇవ్వనున్నట్టు జాబ్స్‌కో ఆర్డీనేటర్‌లు అనంతలక్ష్మి, రాము పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన వారితో శిక్షణ ఇచ్చి ఆ తరువాత ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. సోమవారం నుంచి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు.

ఎకరాకు ఐదు బస్తాలే..!

● వేరుశనగ పంటకోత ప్రయోగాల్లో వెల్లడి

ధర్మవరం రూరల్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది కూడా వేరుశనగ పంట అంతంత మాత్రమే దిగుబడి వచ్చింది. మండలంలోని రావులచెరువు రెవెన్యూ గ్రామంలో శనివారం మండల ఏఎస్‌ఓ కేఎస్‌ఎల్‌ఎన్ శర్మ ఆధ్వర్యంలో ఖరీఫ్ లో సాగుచేసిన వేరుశనగలో పంటకోత ప్రయోగాలు చేపట్టారు. 20మీటర్ల చుట్టుకొలతలో గ్రామానికి చెందిన రైతు ఓబిరెడ్డి పొలం సర్వే నంబర్ 179-3సీలో 3కిలోల 300గ్రాములు, నల్లపరెడ్డికి చెందిన సర్వేనంబర్ 183-1లో వేరుశనగ పొలంలో 3కిలోల 200గ్రాముల మాత్రమే దిగుబడి వచ్చినట్టు ఏఎస్‌ఓ తెలిపారు. ఈ లెక్కన ఎకరాకు ఆరు బస్తాల వరకు దిగుబడి వచ్చినట్లు ఆయన తెలిపారు. దిగుబడి తగ్గడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌ఏ రాజశేఖర్, గ్రామరైతులు మురళీమోహన్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తమైన ఎక్సైజ్ అధికారులు

తనకల్లు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా మొలకల చెరువు మండల క్రేందంలో నకిలీ మద్యం శుక్రవారం బయట పడింది. దీంతో తనకల్లు మండలంలో పనిచేస్తున్న ఎక్సైజ్ అధికారులు ఉలిక్కిపడ్డారు. అనంతపురం ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు, తనకల్లు ఎక్సైజ్ అధికారులు శనివారం మండలంలోని కొర్తికోట, చెక్కవారిపల్లి, టి. సదుం, బాలసముద్రం, కొక్కంటి క్రాస్ మర్రెడ్డిపల్లి, చీకటిమానిపల్లి, దండువారిలప్లి, కోటపల్లి సీఆర్‌పల్లి తదితర గ్రామాల్లో ఒక్కసారిగా దాడులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తనకల్లు ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్, ఎస్‌లు జిలాన్ బాష, తిప్పేస్వామి, అనంతపురం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అలీ, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


చింతల రాయుడు (ఫైల్)

బత్తలపల్లి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని వెంకటగారిపల్లి క్రాస్ వద్ద శనివారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో చింతల రాయుడు(60) మృతి చెందగా ఒకరు గాయపడినట్లు ఎస్‌ఐ సోమశేఖర్ తెలిపారు. తాడిమర్రి మండలం పుల్లంపల్లికి చెందిన గోనుగుంట్ల రాజశేఖర్, ఆయన తండ్రి చింతలరాయుడు కలసి ద్విచక్ర వాహనంలో బత్తలపల్లికి వెళ్లన్నారు. అయితే ముందు ద్విచక్రవాహనంలో వెళ్తున్న పుల్లనారాయణపల్లికి చెందిన ఆదినారాయణరెడ్డి సడన్‌గా కుడివైపు తిప్పడంతో వెనుక వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజశేఖర్, చింతలరాయుడు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. వారిని 108 వాహనంలో స్థానిక ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. చితలరాయుడు పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ద్విచక్రవాహనాలు ఢీ - ఇద్దరికి గాయాలు

గాండ్లపెంట, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండలకేందంలోని ప్రెటోల్‌బంక్ సమీపంలో మల్లమీదపల్లి రోడ్డుపై ద్విచక్రవాహనాలు శనివారం ఎదురెదురుగా ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. వేపకుంట గ్రామానికి తరుణ్‌కుమార్‌రెడ్డి ద్విచక్రవాహనంలో గాండ్లపెంటకు వస్తున్నాడు. అలాగే లోకేశ్వర్‌రెడ్డిఅనే వ్యక్తి గాండ్లపెంట ఉంచి స్వగ్రామమైన బోలుగుట్లపల్లికి ద్విచక్రవాహనంలో వెళ్తున్నాడు. ఈ రెండు పెట్రోల్ బంక్ సమీపంలో ఎదురెదురుగా ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని కదిరి ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

వాసవీమాతకు పుష్పాభిషేకం


మూలవిరాట్‌కు పుష్పాభిషేకం చేస్తున్న అర్చకులు

ధర్మవరం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా స్థానిక వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి మూల విరాట్‌కు శనివారం అర్చకులు పుష్పాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి మూల విరాట్‌ను ఉదయం ప్రత్యేకంగా అలంకరించి, అనంతరం పుష్పాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవీ మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

దుర్గమ్మ నిమజ్జనం

ధర్మవరం: దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గమ్మ విగ్రహాన్ని శనివారం సంఘమేశ్వరం చెరువులో నిమజ్జనం చేశారు. పట్టణంలోని స్వయంభూ కాలభైరవస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయంలో పూజారి ధనుంజయ ఆచారి దుర్గమ్మ విగ్రహాన్ని ఏర్పాటుచేసి, 11 రోజుల పాటు విశేష పూజలు చేశారు. అమ్మవారి విగ్రహాన్ని శనివారం ఊరేగింపుగా సంఘమేశ్వర చెరువు వద్దకు తీసుకెళ్లి అక్కడ పూజలు నిర్వహించి నిమజ్జనంచేశారు.


దుర్గమ్మ విగ్రహాన్ని సంఘమేశ్వర చెరువులో నిమజ్జనం చేస్తున్న దృశ్యం

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

నల్లమాడ, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని క్రాస్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆటోడ్రైవర్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు బలహీనవర్గాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మూలే శివ శంకర్, ఎల్‌ఐసీ నరసింహులు, నాయకులు బుట్టి నాగభూషణం, నాయుడు, కోట్ల మంజునాథరెడ్డి, సోనుకేశవులు, అగ్గిరాముడు తదితరులు పాల్గొన్నారు.


సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

శాంతిభద్రతలపై దృష్టి పెట్టండి

● బాబా శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం
● ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే సింధూరా రెడ్డి, మాజీ మంత్రి పల్లె


ఎస్పీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే, మాజీమంత్రి

పుట్టపర్తి రూరల్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): జిల్లాలో శాంతిభద్రతలకు పెద్ద పీట వేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి ఎస్పీ సతీష్ కుమార్‌ను కోరారు. వారు శనివారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీని మర్యాద పూర్వ కంగా కలశారు. పుష్పగుచ్ఛం అందజేసి పట్టుశాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఎస్పీతో మాట్లాడుతూ... జిల్లాలో ముఖ్యంగా నియోజకవర్గంలో శాంతిభ ద్రతలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా వచ్చే నవంబరు నెలలో సత్యసాయి జయంతి వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దామన్నారు. నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న ఎస్‌ఐ, కానిస్టేబుల్ పోస్టులను తక్షణం భర్తీచేయాలని కోరారు. నియోజకవర్గంలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు, చోరీలు జరుగకుండా పల్లెల్లో ప్రశాంత వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా పేకాట, రౌడీయిజం గంజాయి వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి వాటిని పూర్తిగా అరికట్టాలని వారు ఎస్పీని కోరారు. ఎస్పీని కలిసిన వారిలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్‌యార్డు చైర్మన్ పూల శివప్రసాద్, కూటమి నాయకులు, కన్వీనర్లు ఉన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

● పాల్గొన్న ఎంపీ బీకే, ఎమ్మెల్యే కందికుంట


అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

తనకల్లు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లో శనివారం అంబేడ్కర్ ప్రిగహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే కందికుంట వెంకట్రప్రసాద్ పాల్గొని అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహావిష్కరణ లో పాలుపంచుకోవడం తమకు ఎంతో సంతోషదాయకమన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన నిరూపిం చారని వివరిచారు. ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా ఉన్న విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకున్నప్పుడే ఆయనకు నివాళులర్పించిన వారమవుతామన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అంబేడ్కర్ ప్రిగహ ఏర్పాటుకు కృషి చేసిన వారిని ఎమ్మెల్యే ఎంపి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, నాయకులు బంగారు కృష్ణమూర్తి, పవన్ కుమార్‌రెడ్డి, బీగం శంకర్ నాయుడు, బాగేపల్లి చలపతి, సోపాలెం నాగభూషణం, ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్, పులికంటి నరసింహులు, తహసీల్దార్ షాబుద్దీన్, ఎంపీడీఓ రామానాయక్, ఎస్‌ఐ గోపి తదితరులు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ మస్తాన్ వలి భోజన వసతి ఏర్పాటు చేశారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులు

● కౌన్సిల్ సమావేశంలో ధ్వజమెత్తిన సభ్యులు


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్

పుట్టపర్తి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): అధికారులు ఏమాత్రం ప్రొటోకాల్ పాటించడం లేదని కౌన్సిల్ సభ్యులు ధ్వజమెత్తారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో శనివారం చైర్మన్ తుంగా ఓబుళపతి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. అధికారులు ఏ మాత్రం ప్రొటోకాల్ పాటించడంలేదని, బిల్లులు చేయించుకోవడానికి మాత్రమే సమావేశాలు నిర్వహి స్తున్నారని చైర్మన్‌తో పాటు వైస్‌చైర్మన్ తిప్పన్న, కౌన్సిల్ సభ్యులు అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సమావేశం గురించి ఎలాంటి సమాచారం ఇవ్వరని, ప్రొటోకాల్ పాటించరని, ఇక సమావేశాలకు ఎందుకు రావాలని నిలదీశారు. సభ్యులు ప్రతిపాదించిన ఏ పనులనూ చేయడం లేదని విమర్శించారు. టీడీపీ ఫ్లోర్‌లీడర్ రత్నప్పచౌదరి జోక్యం చేసుకుని అధికారులు గౌరవం ఇవ్వనప్పుడు ప్రజాప్రతినిధులు పదవులకు రాజీనామా చేయాలని సూచించారు. దీంతో వైసీపీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ జోక్యం చేసుకుని సభ్యుల విషయంలో ప్రొటోకాల్ పాటిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 20 వార్డులను 27 వార్డులుగా విభజిస్తున్నామని ఇందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. వార్డుల విభజనలో సభ్యుల ప్రతిపాదనలను తప్పక పరిశీలి స్తామని పేర్కొన్నారు. వార్డులలో తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు సక్రమంగా ఏర్పాటు చేయడంలేదని కౌన్సిలర్‌లు చెరువు భాస్కర్, సూర్యాగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం సైతం వార్డుల విభజనపై అభ్యంతరాలు స్వీకరిస్తామని కమిషనర్ తెలియజేశారు.

పండ్లతోటల పెంపకం చేపట్టండి

తాడిమర్రి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పండ్లతోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రంగారావు, ఏపీఓ అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆత్మకూరులో శనివారం పండ్లతోటల పెంపెంకం కార్యక్రమంలో భాగంగా రైతు ఆదినారాయణ పొలంలో మొక్కలు నాటారు. ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడ పోస్టర్ల విడుదల

కదిరి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల అపరిష్కృత సమస్యలపై ఈ నెల 7న వియవాడ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాల ని ఫ్యాప్టో చైర్మన్ గజ్జల హరిప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. స్థానిక ఆర్ అండ్‌బీ బంగ్లాలో శనివారం ఆయన ధర్నా పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ సంఘాలతో చర్చించి విద్యారంగ ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు జవహర్, ఆంజనేయుడు, రమేష్, ఆదిబయన్న, రాజశేఖర్, నారాయణ, తాహీర్ వలి, హనీఫ్ ఖాన్, భార్గవ్, వెంకటేష్‌బాబు, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మకండి: తహసీల్దార్

నంబులపూలకుంట, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): అసైన్‌మెంట్ భూములకు పట్టాలిప్పిస్తామని దళారులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని తహసీల్దార్ దేవేందర్ నాయక్ రైతులకు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాయంలో శనివారం మండల సర్వసభ్య స మావేశం నిర్వహించారు. ఎంపీపీ రాము అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ పార్థసారథి అజెండా చదివి వినిపించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో భూముల రీ సర్వే జరుగుతోందని రైతులు సహకరించాలన్నారు. అసైన్‌మెంట్ భూములకు పట్టాలిస్తామని దళారుల చెబితే నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఎంఈఓ గోపాల్ నా యక్, ఏఓ లోకేశ్వర్‌రెడ్డి, ఏఈ సాలెహబాషా, వైద్యాధికారి బాలాజీ నాయక్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆధార్ సేవలు

కదిరిఅర్బన్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): తపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం నుంచి ఈ 10వ తేదీ వరకు తపాలా శాఖ కదిరి సబ్ డివిజన్ కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసినట్లు సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్‌నాయక్ ఒక ప్రక టనలో తెలిపారు. ఏడు నుంచి 15 వయస్సు ఉన్న వారికి బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరి చేసిందని వారి కోసం ఆధార్ కేంద్రం అందుబాటులో ఉంటుందన్నారు.

కుక్కల బెడదతో బెంబేలు

తనకల్లు, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో ఊరకుక్కల బెడదతో జనం బెంబేలెత్తి పోతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇందిరానగర్, తారక రామానగర్ ప్రాంతాల్లో పగటి పూట రోడ్డు వెంబడి వెళ్లే చిన్నారులపై దాడులకు తెగబడుతున్నాయి. బస్టాండ్ కూడలిలో కుక్కలకు భయపడి, బాటసారులు, బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు పక్కకు తప్పుకోవాల్సి వస్తోంది. గొర్రెల కాపర్లు అయితే కంటిమీద కనుకులేకుండా కాపాలా ఉండాల్సి వస్తోంది. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా గొర్రెలపై కుక్కలు దాడిచేస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. కుక్కలు దాడి నుంచి నాటుకోళ్లను కాపాడుకోవడం కష్టంగా మారిందని ఇందిరానగర్ వా సులు వాపోతున్నారు. ఇళ్లలోనుంచి కోళ్లు బయటకు రాగానే కుక్కలు దాడికి పాల్పడు తున్నట్లు తెలిపారు. కుక్కల బారినుంచి కాపాడాలని పంచాయతీ అధికారులకు పలు మార్లు వినతిపత్రాలు ఇచ్చుకున్నా, ప్రయోజనం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.


తనకల్లు బస్టాండ్‌లో కుక్కల స్వైరవిహారం

భక్తులతో కిటకిటలాడిన ఖాద్రీశుడి ఆలయం


స్వామి దర్శనం కోసం భారీగా వచ్చిన భక్తులు

కదిరి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటాడింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. శుక్రవారం ఉదయం నుంచి ఆలయం భక్తులతో నిండిపోయింది. సెలవులు ముగియడంతో భక్తులు తమ పని ప్రదేశాలకు వెళ్లే క్రమంలో దైవ దర్శనం చేసుకునేందుకు అధికంగా వచ్చారు. ఆలయ ఆధికారులు అన్నదానంతో పాటు ఇతర వసతులు కల్పించారు.

నేడు, రేపు ధర్మవరంలో మంత్రి పర్యటన

ధర్మవరం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రెండు రోజుల పాటు పట్టణంలో పర్యటించనున్నట్టు బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీశ్‌బాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10-30 గంటలకు బత్తలపల్లి మండలం గంటాపురంలో ఏర్పాటు చేసిన సీతారామచంద్రస్వామి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 12గంటలకు పట్టణంలోని కొత్తపేటలో మైనార్టీలు నిర్వహిస్తున్న 47న ఉరుసు మహోత్సవంలో పాల్గొని, అనంతరం ఒంటి గంటకు ఎన్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటారన్నారు. సాయంత్రం 4గంటలకు ముదిగుబ్బ వాసవీ కల్యాణమండపంలో ఏర్పాటుచేసిన ఆర్‌ఎస్‌ఎస్ విజయ దశమి ఉత్సవాల్లో పాల్గొంటారన్నారు. సోమవారం ధర్మవరం మండలంలోని తుమ్మల గ్రామంలో నిర్వహించే కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని హరీశ్ బాబు తెలిపారు.

'ఆకుకూరలు అద్భుత ఔషధాలు'

పుట్టపర్తి రూరల్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతలకు అకుకూరలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత పేర్కొన్నారు. అవి అద్భుత ఔషధాలన్నారు. మండలపరిధిలోని పెడపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణపక్వాడా, బేటీ బచావో- బేటీ పఢావో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... స్థానికంగా ప్రకృతి సిద్ధంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, ధాన్యాలు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో అందించే ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె సూచించారు, ప్రతి ఆడశిశువు జన్మించిన ఇంటిలో మొక్కనాటి సంరక్షించాలన్నారు.. కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త, ఆయా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ


ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

బత్తలపల్లి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గంటాపురం గ్రామంలో రెండు రోజులుగా రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రా మంలోని రామాలయం శిథిలావస్థకు చేరడంతో, దానిని తొలగించి నూతన అలయన్ని నిర్మించారు. ఈ సందర్భంగా శుక్రవారం గణపతి పూజ, అంకురారోపణతో పూజాకార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం వేదపండితుల మత్రోచ్ఛారణ నడుమ ధ్వజస్థంభ ప్రతిష్ఠ చేశారు. ఎంపీ పార్థసారథి హాజరై పూజలు నిర్వహంచారు. సాయంత్రం విగ్రహాలను పురవీధుల్లో ఉరేగించారు. చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్‌మోహన్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం తెల్ల వారుజామున గం. 3:55కు సీతారామాంజనేయ విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు అలయ కమిటీ సభ్యులు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ప్రతి ఇంటా బంధు వులు రావడంతో గ్రామంలో సందడి నెలకొంది.

8, 9 తేదీల్లో చదరంగం పోటీలు

ధర్మవరం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : పట్టణానికి చెందిన యువర్స్ ఫౌండేషన్, అనంతపురానికి చెందిన హైబ్రో చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 8,9 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఓపెన్ చదరంగం పోటీలను నిర్వహించనున్నట్టు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ డైరెక్టర్ ఈశ్వరయ్య తదితరులు తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక ఉషోదయ స్కూల్‌లో వారు విలేఖరులతో మాట్లాడారు. ఈ టోర్నీని స్థానిక ఉషోదయ పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి రూ. 8వేలు, ద్వితీయ రూ. 6వేలు, తృతీయ రూ.4వేలు, నాలుగో బహుమతి రూ.3వేలు, ఐదో బహుమతి రూ. 2వేలుతో పాటు మరిన్ని బహుమతులు అందజేస్తామన్నారు. చెస్ క్రీడపై ఆశక్తి ఉన్న వారు 8వతేదీ ఉదయం 8గంటలలోపు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నీ హానరబుల్ ప్రెసిడెంట్ డాక్టర్ బీవీ సుబ్బారావు, ఆర్గనైజింగ్ ప్రసిడెంట్ చాంద్‌బాషా, ఆర్గనై జింగ్ సెక్రటరీ కెఎస్ జాకీర్‌హుస్సేన్, యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు శీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్, సభ్యులు వైకే శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు


మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు శింగనమల కిషోర్

ధర్మవరం రూరల్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాఘవేంద్రస్వామి కల్యాణ మండపంలో గాంధీనగర్‌కు సంబంధించి రాష్ట్రీయస్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను శనివారం ఆ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వ్యాయామ ఉపాధ్యాయులు బద్దెల శివకృష్ణ, ప్రధాన వక్తగా శింగనమల శివకిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శివకిషోర్ మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ దేశంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ప్రజలందరూ దేశభక్తి కలిగిఉండి, మన సంస్కృతిని, ధర్మాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించడం అలవర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ ప్రచారప్రముఖ్ సీకే వివేకానంద, జిల్లా సహకార్యవాహ్ సీకే శరత్‌బాబు, ఉపాధ్యాయ ప్రముఖ్ అన్నం అరవింద్, స్వయంసేవకులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సంబరాలు



ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆటోడ్రైవర్లు

లేపాక్షి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ఇచ్చిన మాట ప్రకారం ఆటోయజమానులకు వారి ఖాతాలో రూ.15వేలను శనివారం రాష్ట్ర ప్రభుత్వం జమచేసింది. దీంతో ఆటో డ్రైవర్లు సంబరాలు జరుపుకున్నారు. శనివారం స్థానిక బస్టాండు వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం టూరిజంశాఖ డైరెక్టర్ జయప్ప మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక నాయకుడు చంద్రబాబు అన్నారు. అనంతరం కేక్‌కట్‌చేసి పంచుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటాపురం అభి, మాజీ ఎంపీపీ ఆనంద్‌కుమార్, నాయకులు అంగడి అంజి, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కబేళాలపై అధికారుల దాడులు

నలుగురిపై కేసు నమోదు



పశువులున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

హిందూపురం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని మోతుకపల్లి వద్ద అక్రమంగా నిర్వహిస్తున్న కబేళాలపై మున్సిపల్, పోలీస్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. సమాచారం మేరకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డీఎస్పీ మహేష్, సీఐలు రాజగోపాల్‌నాయుడు, జనార్దన్, కరీం శనివారం దాడులు నిర్వహించారు. అక్కడున్న సుమారు 80 పశువులను గుర్తించారు. కొన్ని ఆవులున్నాయని గుర్తించారు. అయితే కర్ణాటక నుంచి శుక్రవారం రాత్రి హిందూపురానికి కంటైనర్‌లో పశువులను తరలించినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో కేసు నమోదుచేయనున్నట్లు డీఎస్పీ మహేష్ తెలిపారు. ఇందులో నలుగురిని గుర్తించి కేసు నమోదుచేస్తామన్నారు.

విద్యార్థులతో మమేకం కావాలి: డీఐఈఓ

హిందూపురం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందని అయితే ఉపాధ్యాయులు బోధనలో పరిజ్ఞానంతో కూడిన విద్యను బోధించాలని డీవైఈఓ రెడ్డప్ప సూచించారు. శనివారం బిట్ కళాశాలలో 2025డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీవైఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకం కావాలని ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువలతో కూడుకున్నదన్నారు. బాధ్యతాయుతంగా అంకిత భావంతో పనిచేసి విద్యాభివృద్ధికి సమాజ శ్రేయస్సుకు దోహదపడే విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు ధరించే దుస్తులు, నడవడిక విషయంలో సంప్రదాయాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో అకడమిక్ కార్యనిర్వాహణ జిల్లా అధికారి మాలిక్, ఎంఈఓలు శేషాచలం, గంగప్ప, ప్రసన్నలక్ష్మీ, డైట్ పరిశీలకులు ప్రభాకర్, ఆదర్శ్, శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బాబా పాల్గొన్నారు.

విజేత డేర్ డెవిల్స్ జట్టు

అగళి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గత రెండు రోజులుగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో డేర్ డెవిల్స్ జట్టు ట్రోఫీని కైవసం చేసుకుంది. శనివారం డేర్ డెవిల్స్ వారియర్స్‌జట్టు, ఐకాన్ స్టార్స్ జట్టు ఫైనల్స్‌లో తలపడ్డాయి. ఇందులో డేర్ డెవిల్స్ జట్టు గెలుపొందింది. దీంతో జట్టు కెప్టెన్ మంజునాథ్ ట్రోఫీతోపాటు రూ.11,111 నగదు అందుకున్నారు. రన్నర్స్ జట్టు కెప్టెన్ నరసింహమూర్తికి రూ.6,666 నగదు అందజేశారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విద్యార్థుల సత్తా



సత్తాచాటిన విద్యార్థులు

సోమందేపల్లి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సోమందేపల్లి విద్యార్థులు సత్తాచాటారు. జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ ఆటల పోటీల్లో మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇందు మొదటి స్థానం, రాకేష్, సాదిక్, అశ్విని, నర్మద, అకిల్ రెండో స్థానంలో నిలిచారు. రాష్ట్రస్థాయి పోటీలకు మంగళగిరిలో జరిగే ఎంపిక ప్రక్రియలో వారు పాల్గొనున్నట్లు పీడీఎస్ బాలాజీనాయక్, విజయ రామారావు, బీసీ రమేష్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



నేత్రావతి (ఫైల్)

గుడిబండ, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళికెర గ్రామానికి చెందిన నేత్రావతి(38) రోడ్డు ప్రమాదంలో శనివారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నేత్రావతి ఆమె భర్త తిప్పేస్వామి ఇద్దరు కలిసి పనుల నిమిత్తం పావగడకు ద్విచక్రవాహనంలో వెళ్లి పనులు ముగించుకుని తిరుగుప్రయాణంలో వస్తున్నారు. ద్విచక్రవాహనానికి పెట్రోల్ వేసుకుని వస్తానని భార్య నేత్రావతికి చెప్పి వెళ్లాడు. రోడ్డు పక్కన నిలబడిన నేత్రావతిని లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈ విషయంపై పావగడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

హిందూపురం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. స్థానిక రోటరీక్లబ్ కార్యాలయంలో కడపలోని పుష్పగిరి కంటి వైద్య ఆసుపత్రి సహకారంతో కార్యక్రమం జరిగింది. వైద్యులు గోవర్ధన్‌రెడ్డి పాల్గొని 70మందికి కంటి పరీక్షలు నిర్వహించి 25మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరిని కడప పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలుచేస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కళ్యాణ్‌కుమార్, కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, సభ్యులు ఓబుళకొండయ్య, నాగన్న, గోవర్ధన్‌రెడ్డి తదితరులు నిర్వహించారు.

ఇద్దరి ఆత్మహత్యాయత్నం

గోరంట్ల, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేర్వేరు ప్రాంతాలకు చెందినవారు కుటుంబ కలహాలతో శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గోరంట్ల పట్టణం చౌడేశ్వరి కాలనీ చెందిన నాగరాజు విషద్రావకం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా కారావులపల్లి తండాకు చెందిన తిరుపాల్ నాయక్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అస్వస్థతకు గురయిన వారిని గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ తేజస్విని చికిత్స జరిపారు. మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక వాహనంలో హిందూపురం ఆసుపత్రికి తరలించారు.

ఆటో డ్రైవర్ల జీవితాల్లో వెలుగులు

రూ.15 వేలు ఖాతాల్లో జమ

టీడీపీ నాయకులు



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప

హిందూపురం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ఆటోడ్రైవర్ల జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపిందని టీడీపీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, మున్సిపల్ చైర్మన్ రమేష్ అన్నారు. శనివారం హిందూపురంలో ఆటో డ్రైవర్లు ఎంజీఎం క్రీడా మైదానం నుంచి ఆర్టీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ఎల్ఈడీ స్ర్కీన్‌లో తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిందన్నారు. ఇతర సంక్షేమ పథకాలను సైతం నెరవేరుస్తోందన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ కావడంతో వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. స్త్రీశక్తిపథకం మహిళలకు ఎంతగానో ఉపయోగపడిందని, అయితే ఆటోడ్రైవర్లకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశ్యంతో వారి ఖాతాలో రూ.15వేలు జమ చేయడం జరిగిందన్నారు. హిందూపురం 908 మంది ఆటో డ్రైవర్లకు రూ.1.36కోట్లు వారి ఖాతాల్లో జమచేశారన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఘనత చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కే దక్కిందన్నారు. ప్రధాని మోదీ నుంచి సహకారం పుష్కలంగా ఉండటంతో రాష్ట్ర అభివృద్ధి వేగం పుంజుకుందన్నారు. ఈ సందర్భంగా చెక్కును ఆటోడ్రైవర్లకు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే బాలకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు బేవనహళ్లి ఆనంద్, జయప్ప, చంద్రమోహన్, పరిమళ, శ్రీదేవి, పార్టీ కన్వీనర్లు వెంకటేశ్, రాము, అభిలాష్, శ్రీనివాస్, నాయకులు నాగరాజు, అనీల్‌కుమార్, సతీష్, పవన్, డైమండ్‌బాబా, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు పురస్కారం

4 పంచాయతీలకు స్వచ్ఛ అవార్డులు



తూమకుంటలో చెత్తసంపద కేంద్రం వద్ద స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్)

హిందూపురం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): పెనుకొండ రెవెన్యూ సబ్‌డివిజన్ పరిధిలో నాలుగు పంచాయతీలు జిల్లాస్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డుకు ఎంపికయ్యాయి. హిందూపురం మండలంలో తూమకుంట, కిరికెర, లేపాక్షి మండలంలో బిసలమానేపల్లి, గోరంట్ల పంచాయతీలకు ఈ అవార్డు దక్కాయి. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ కార్యక్రమాల్లో చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డులను ప్రకటించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రత, ఒకసారి ప్లాస్టిక్ నిషేధం, సుస్థిర వ్యర్థపదార్థాల నిర్వహణ పద్ధతుల్లో కొత్త ప్రమాణాలను నెలకొల్పడంతో ఈ పంచాయతీలను ఎంపిక చేశారు. ఈ ఏడాది ఆగస్టు 20నుంచి సెప్టెంబరు 27వరకు చేపట్టిన సర్వేల ఆధారంగా అవార్డులకు ఎంపిక చేశారు. పుట్టపర్తిలోని శిల్పారామంలో సోమవారం జరిగే కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా ఆయా పంచాయతీలకు పురస్కారాలు అందజేయనున్నారు.

శుభ్రతే పరమావధిగా..

హిందూపురం మండలం తూమకుంట పంచాయతీలో సర్పంచ్ రత్నమ్మ, కార్యదర్శి కెంచరాయప్ప పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. వ్యర్థపదార్థాలు బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా, ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను బాగా తగ్గించారు. మురుగు కాలువల శుభ్రత, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన లేకుండా చర్యలు చేపట్టారు. ప్రతి ఇంటి ముందు చెత్తను చెత్తతో సంపద తయారీ కేంద్రాలకు తరలించేవారు. 15రోజులకోసారి పంచాయతీలో డ్రైనేజీలు శుభ్రం చేయడం, వర్షాకాలంలో మురుగు ఉన్నచోట బ్లీచింగ్ చల్లించడం దోమలున్న చోట ఫాగింగ్ చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.

హిందూపురం మండలంలోని మేజర్ పంచాయతీ కిరికెర పరిధిలోని గ్రామాల్లో పరిశుభ్రతపై ఆ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ చూపారు. సర్పంచ్‌తో కలిసి ఎక్కడ బడితే అక్కడ చెత్త పడేయకుండా చర్యలు తీసుకున్నారు. లేపాక్షి మండలం బిసలమానేపల్లి పంచాయతీలో కూడా పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. గోరంట్ల పంచాయతీ కూడా పరిశుభ్రత, చెత్త సంపద, ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్వే చేసిన బృందాలు ఈ అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకుని జిల్లాస్థాయి అవార్డుకు ఎంపిక చేశాయి. వీరికి సోమవారం పుట్టపర్తిలోని శిల్పారామంలో జరిగే కార్యక్రమంలో పురస్కారాలు అందజేస్తామని ఆహ్వానం పంపారు.

ప్రజల ఆరోగ్యమే ముఖ్యం : కెంచరాయప్ప, పంచాయతీ కార్యదర్శి, తూమకుంట



గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజల ఆరోగ్యం ముఖ్యంగా భావించి పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాం. పంచాయతీలోని ప్రతి వార్డులో నిరంతరం పర్యవేక్షిస్తాం. ముఖ్యంగా మురుగు కాలువలు శుభ్రం చేయించడం, బ్లీచింగ్ చల్లించడం వంటి కార్యక్రమాలతోపాటు ఇళ్లవద్ద ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తీసుకెళ్లి చెత్తతో సంపద తయారీ కేంద్రానికి తరలిస్తాం. వచ్చే ఏడాది రాష్ట్రస్థాయి అవార్డు కోసం పోటీపడతాం.

అమెరికా ఆధిపత్య ధోరణిని వ్యతిరేకిద్దాం

సీపీఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ



కరపత్రాలు చూపుతున్న సీపీఎం నాయకులు

పెనుకొండ, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): అమెరికా ఆధిపత్య ధోరణిని వ్యతిరేకించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక గాంధీ సర్కిల్‌వద్ద శనివారం అమెరికా ఆధిపత్య ధోరణిని వ్యతిరేకిస్తూ సీపీఎం ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన వాణిజ్య యుద్ధం వల్ల భారత్, ప్రపంచ దేశాలపై ప్రభావం పడుతోందన్నారు. రాష్ట్రంలో ఆక్వా, టెక్స్‌టైల్స్, గార్మెంట్స్, పట్టు, డెయిరీ, ఉద్యాన రంగాలు దెబ్బతింటున్నాయన్నారు. ఉద్యోగులు, కార్మికులు, రైతాంగం, రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశమంతా ఉద్యమించాల్సిన అవసరం వచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు హరి, మండల కమిటీ సభ్యులు బాబావలి, నాగరాజు, నరసింహ, రాజారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున పాల్గొన్నారు.

తగ్గిన జీఎస్టీ అమలు చేయాలి

లేకుంటే చర్యలు తప్పవు

వాణిజ్యపన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ హెచ్చరిక



మాట్లాడుతున్న భాస్కర్‌వల్లి

సోమందేపల్లి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ అమలు చేయకపోతే చర్యలు కఠినంగా ఉంటాయని వాణిజ్య పన్నులశాఖ అనంతపురం డివిజన్ డిప్యూటీ కమిషనర్ భాస్కర్‌వల్లి అన్నారు. శనివారం సోమందేపల్లిలోని మండల సమైఖ్య కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ, సూపర్‌సేవింగ్స్‌పై గ్రామస్థాయిలో మహిళలు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గతనెల 22 నుంచి జీఎస్టీ తగ్గించారని అయితే కొన్నిచోట్ల అమలు కాలేదని తెలుస్తోందన్నారు. అలాంటివారు వెంటనే దీనిని అమలు చేయకపోతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. డీఎస్టీ 2.0తో వస్త్రాలపై పన్నులు తగ్గడంతో చేనేత వస్త్రాలు వినియోగదారులకు తక్కువ ధరకే లభ్యమవుతాయన్నారు. వస్త్రాలపై పన్ను తగ్గింపు ప్రయోజనాలను వివరించారు. తగ్గిన పన్నులపై ప్రజలకు విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జీఎస్టీ తగ్గింపుతో చిన్నవ్యాపారులు, చేనేత ఉత్పత్తిదారులకు పన్ను భారం తగ్గిందన్నారు. కార్యక్రమంలో హిందూపురం వాణిజ్యపన్నులశాఖాధికారి కృష్ణవేణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ట

సత్ప్రవర్తనతో మెలగండి

సీనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి వెంకటేశ్వర్లు నాయక్



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు నాయక్

హిందూపురం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): జైలు నుంచి బయటికి వెళ్లిన తరువాత సత్ప్రవర్తనతో మెలగాలని సీనియర్ సివిల్ న్యాయాధికారి వెంకటేశ్వర్లు నాయక్ సూచించారు. శనివారం స్థానిక సబ్‌జైలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో రిమాండులో ఉన్న ఖైదీలు ఎప్పటి నుంచి ఉన్నారు..? ఏయే కేసుల్లో ఉన్నారు..? తదితర విషయాలపై ఆరాతీశారు. న్యాయవాదులను నియమించుకునే స్థోమతలేనివారు కోర్టు దృష్టికి తీసుకురావాలన్నారు. క్షణికావేశంలో చేసిన తప్పులు జైలుపాలు చేస్తాయని, దీంతో జైలునుంచి బయటికి వెళ్లాక మార్పురావాలన్నారు. అదేవిధంగా ఫిర్యాదుల పెట్టెను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా కాగితంలో రాసి ఆ పెట్టెలో వేయాలన్నారు. అందుతున్న భోజనం లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. 90 రోజులకు పైగా ఉన్న రిమాండు ఖైదీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జైలు అధికారి హనుమప్ప, న్యాయవాది నవేరా, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

గుడిబండ, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఫలారం గ్రామానికి చెందిన ముగ్గురు నుంచి 144 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ రాజకుల్లాయప్ప తెలిపారు. ఫలారం గ్రామంలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు

చికిత్స పొందుతూ మృతి

గోరంట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పుట్టపర్తి రహదారిలో మందలపల్లి వద్ద ద్విచక్రవాహన ప్రమాదంలో గాయపడ్డ రామాంజనేయులు(54) అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించినట్లు సిఐ శేఖర్ తెలిపారు. మందలపల్లి వద్ద హైవేరోడ్డు పనులు జరుగుతుండగా కుక్క అడ్డు రావడంతో ద్విచక్రవాహనం బోల్తాపడింది. అతన్ని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. మృతుడు కుమారుడు నాగేంద్ర ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

డిజిటల్‌బుక్ ఆవిష్కరణ

అమరాపురం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో మాజీ వైసీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాంతరాజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ వాగేష్ శనివారం డిజిటల్‌బుక్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ నాయకులపై దాడులు దౌర్జన్యాలు అధికమయ్యాయన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయండి

● ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే



మాస్కు ధరించి ఆస్పత్రిలో ఉంటూ..

మడకశిర టౌన్, అక్టోబరు4(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యసేవలు అందించాలని. నిర్లక్ష్యం పనికిరాదని అందరూ బాధ్యతగా పనిచేసి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. శనివారం ఉదయం టీ టైం విత్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఉదయం మడకశిర ఆసుపత్రిని ఓ సాధారణ వ్యక్తిలా మాస్కు ధరించి పరిశీలించారు. ఎవరు గుర్తు పట్టకపోవడంతో కాసేపు రోగులకు అందుతున్న వైద్య సేవలు, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సేవలను స్వయంగా చూశారు. అక్కడ ఉన్న కొంత మంది రోగులు తమకు సరైన సేవలు అందించడం లేదని దీంతో తాము ఇతర ప్రాంతాలకు వెళ్లి చికిత్సలు చేయించుకోవాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు విధుల్లోకి వచ్చినట్లు హాజరు నమోదు చేసి వెంటనే తిరిగి వెళ్తున్నారన్న విషయాన్ని ఆయన గ్రహించారు. అనంతరం మధ్యాహ్నం మడకశిర సీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అంటూ ప్రశ్నించారు. అలా వస్తారు ఇలా రెఫర్ చేస్తారన్న మాటాలు బయట వినిపిస్తున్నాయని, ఇంత మంది వైద్యులు సిబ్బంది ఎందుకు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి సహకారం అయిన అందిస్తామని పేదలకు మాత్రం మెరుగైన సేవలు అందించి ఈ ప్రాంతంలో మార్పునకు అందరూ కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటివి తన దృష్టికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు.

దైవచింతన అలవర్చుకోండి

మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి



కావేలమ్మను దర్శించుకుంటున్న గుండుమల తిప్పేస్వామి

అగళి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి సూచించారు. దైవభక్తితోనే ముక్తి సాధ్యమని పేర్కొన్నారు. శనివారం అగళి మండలం కొమరేపల్లి, గొల్లహట్టి, మధుడి గ్రామాల్లో జరిగిన కావేలమ్మ దేవి, చిత్రలింగేశ్వరస్వామి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దైవచింతనతో ముక్తి సాధ్యమన్నారు. అనంతరం ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్, మండల కన్వీనర్ మధుడి తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు కుమారస్వామి, మండల క్లస్టర్ ఇన్‌చార్జి శివకుమార్, మాజీ ఎంపీపీలు, నరసింహప్ప, బసవరాజు, సర్పంచ్ రామన్న పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

- బహుజన చైతన్యవేదిక నాయకులు

పెనుకొండ, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని బహుజన చైతన్యవేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో బహుజన చైతన్యవేదిక ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా బెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో సంఘటన చోటు చేసుకుందని, వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వెంకటేశులు, రొద్దం బాబుప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, నరసింహులు, కదిరప్ప, ఈశ్వర్, రామాంజినేయులు, గంగాధర్, ఆంధ్రూస్, అంజినప్ప, నరసింహులు పాల్గొన్నారు.

8 నుంచి ఆధార్ క్యాంపులు

హిందూపురం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): జాతీయ తపాలా వారోత్సవాల్లో భాగంగా ఈనెల 8 నుంచి 14 వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఆధార్ అప్‌డేట్ సేవలు అందించడానికి డివిజన్ వ్యాప్తంగా క్యాంపులు ఉంటాయన్నారు. హిందూపురం హెడ్‌పోస్టాఫీసు, కదిరి, బూదిలి, సబ్‌పోస్టాఫీసు, ధర్మవరం హెడ్‌పోస్టాఫీసు, రైల్వేస్టేషన్ పోస్టాఫీసు, సబ్‌పోస్టాఫీసు హిందూపురం పరిధిలో లోటస్ ఇంగ్లీష్ మీడియం పూలకుంట వద్ద, కొల్లకుంట, ఎల్ఆర్‌జీ మొబైల్ ఆధార్ క్యాంప్‌లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 5-7సంవత్సరాలు, 15-17సంవత్సరాలు మధ్యవయసున్న పిల్లలు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ ఉచితంగా చేస్తారన్నారు. అంతేకాక అక్టోబరు 1 నుంచి 2026 సెప్టెంబరు 30 వరకు ఉచిత సేవలు ఉంటాయన్నారు.

ఎంపీడీఓ బదిలీ

రొద్దం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో పనిచేస్తున్న ఎంపీడీఓ ఆనంద్‌ప్రసాద్ శనివారం బదిలీ అయ్యారు. రొద్దం నుంచి హిందూపురానికి బదిలీ అయ్యారు. రొద్దంలో ఏఓగా పనిచేస్తున్న రాంకుమార్‌ను ఇన్‌చార్జి ఎంపీడీఓగా నియమించారు.

వైభవంగా జంబూ సవారి

అమరాపురం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కెంకెర గ్రామంలో శనివారం కరియమ్మదేవి, ఆంజనేయస్వామికి శనివారం జంబూసవారి వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను ఊరి పొలిమేర వద్ద ఉన్న సెమీ వృక్షం కింద ఉంచి విశేష పూజలు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులకు వెండికవచం ధరింపజేసి జంబూసవారీ నిర్వహించారు.

వాల్మీకి మహర్షికి పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రొద్దం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి భక్తులు పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా శనివారం పెన్నానదిలో కలశపూజ చేశారు. అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రశేఖర్, వీరాంజనేయులు, రామ్మోహన్, చిరంజీవి, జనార్దన్, గోపీ, వేణుగోపాల్, ఆదిశేషు, కిష్టప్ప, వెంకటేశులు పాల్గొన్నారు.

అనవసర గొడవలు వద్దు: సీఐ

లేపాక్షి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): అనవసరంగా గొడవలు చేసుకుని పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిరగకూడదని హిందూపురం రూరల్ సీఐ జనార్దన్ తెలిపారు. శుక్రవారం రాత్రి సోమిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనవసరమైన గొడవలు, ఆస్తి తగాదాలు ఏవైనా ఉంటే చట్టపరంగా చూసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి కుటుంబ సభ్యులు సంతోషంగా జీవించాలన్నారు. మహిళలకు చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్థుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.